జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో మున్సిపల్ వైస్‌పర్సన్ కల్పనా భాస్కర్‌గౌడ్ కుమారుడు నూతనంగా కాకతీయ హోటల్‌ను సోమవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు . – నాగర్‌కర్నూల్, నవంబర్ 25

కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 25 : మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న దామోదర్ అండర్-17 ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. సోమవారం అధ్యాపకులు తెలుపుతూ వనపర్తి జిల్లా పెబ్బేరులో జరిగిన అండర్17 కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌ను అభినందించారు.

వసతి గృహాలను తనిఖీ చేసిన ఆర్డీవో

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్డీవో

కల్వకుర్తి రూరల్, నవంబర్ 25 : కల్వకుర్తి పట్టణంలోని పలు వసతిగృహాలను ఆర్డీవో శ్రీను ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు వసతిగృహాన్ని సందర్శించి వసతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని స్టాక్ రూంలలో ఆహార వస్తువులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న పుస్తకాలు, నోట్స్, దుప్పట్లు,కూరగాయలు, గుడ్లు నిల్వ చేసిన వస్తువులు, మెస్‌చార్జీలు పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.

పీహెచ్‌సీలో అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్

మంటలను ఆర్పడంపై అవగాహన కల్పిస్తున్న ఫైర్‌సిబ్బంది

తిమ్మాజిపేట, నవంబర్ 25 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాగర్‌కర్నూల్ అగ్నిమాపక అధికారులు సోమవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. దవాఖానలో అగ్ని ప్రమాదం జరిగితే, దానిని ఎదుర్కోవడం, ప్రాణనష్టం జరగకుండా ఎలా బయటపడాలి, మంటలను ఎలా అదుపులోకి తీసుకరావాలనేది ప్రత్యక్షంగా చేసి చూయించారు. అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు, పీహెచ్‌సీ సిబ్బందికి అవగాహన కల్పించారు. మంటలను ఆర్పేందుకు రక్షణ పరికరాలని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

డీఈవోకు వినతి అందజేస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 25 : జిల్లాలో సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సోమవారం డీఈవో గోవిందరాజుకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటి వరకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వనందున వివిధదశల్లో నిరసనలు చేస్తామని, 15 రోజుల్లో పరిష్కరించక పోతే తర్వాత ఏ రోజైనా నివరధి సమ్మెకు వెళ్తామని డీఈవోకు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. సమగ్రశిక్షాలో అంకిత భావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులం, భావితరానికి బంగారు బాటలు వేసేది విద్యా అయినప్పటికీ అదేశాఖలో పనిచేస్తున్న మేము కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నామన్నారు. విద్యాశాఖాభివృద్ధికి రాష్ట్రంలోనే కీలకపాత్ర పోషిస్తున్నామని, రోస్టర్, మెరిట్, రూర్ ఆఫ్ రిజర్వేషన్, రాతపరీక్ష ద్వారా కలెక్టర్, చైర్మన్ ఉన్నత కమిటీచే ఇంటర్వ్యూలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపికై వివిధ స్థాయిలో ఉన్నామన్నారు. 18ఏండ్ల నుంచి 19,600 మందికిపైగా ఉద్యోగులు పాఠశాల విద్యాభివృద్ధికోసం నైపుణ్యాలు, కృషిని అందిస్తున్నామన్నారు.

బైక్‌పై నుంచి పడి ఇద్దరికి గాయాలు

తిమ్మాజిపేట, నవంబర్ 25 : మండలంలోని ఆర్ సీతండా వద్ద సోమవారం రాత్రి బైక్ పైపడి నుంచి పడి ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు తండావద్ద రోడ్డుపై ఒక పక్క వడ్లను ఆరబెట్టడంతో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి బోయిన బైక్‌పై వెళ్తున్న బంగారయ్య, విజయకాంత్‌లు అదుపుతప్పి కింద పడడటంతో తీవ్రగాయాలైనట్లు తెలిపారు. వారిని స్థానికులు జడ్చర్ల దవాఖాకు తరలించారు. గాయపడిన వారు తాడూర్ మండలం సిరసవాడ, భలాన్‌పల్లికి చెందిన వారిగా గుర్తించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వంగూరు, నవంబర్ 25 : మండలంలోని అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మేఘనాథం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని 33బై11 సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, SYED KHAJAMOINUDDIN, R/o: H.No: 7-2-17, NEW PREM NAGAR, MAHABUBNAGAR TOWN AND DIST-509001, TG. Changed my name As "KHAJA MOINUDDIN" S/o: RAJ MOHAMMED
NT-326869

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- ప్రజావాణికి 43 ఫిర్యాదులు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 25 : ప్రజావాణి ద్వారా కలెక్టరేట్‌కు అందు తున్న ఫిర్యాదులపై అధికారులు పరిష్కారం మార్గం చూపేందుకు దృష్టి సారించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితుల నుంచి 43 ఫిర్యాదులు రాగా కలెక్టర్, అదనపు కలెక్టర్ దేవసహాయంలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లాఅధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

- అదనపు కలెక్టర్ సీతారామారావు

ఉప్పునుంతల, నవంబర్ 25 : ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జేసీ సీతారామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో మొల్గర సింగిల్‌విండో గోదాం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన ట్లుగానే క్వింటా ధర రూ.2,320 కాగా అలాగే సన్న వడ్లకు క్వింటా రూ.500 బోనస్ రైతులు ఖాతాలోనే జమ పడతాయన్నారు. రైతులందరూ కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రభుత్వం చెప్పిన విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండలంలోని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకవచ్చినట్లయితే వెంటనే కాంటా చేసి రైతుల ఖాతాల్లో నగదు జమయ్యే విధంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పని చేస్తారన్నారు. అలాగే రైస్‌మిల్ యజమాన్యాలను పిలిచి వారికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ భూపాల్‌రావు, ఆర్డీవో మాధవి, డీసీవో రఘునాథ్‌రావు, జిల్లా మేనేజర్ రాజేందర్, తాసీల్దార్ ప్రమీల, సూపరింటెండెంట్ మధు, ఏవో రమేశ్, సీఈవో రవీందర్‌రావు, డైరెక్టర్ కొత్త రవీందర్‌రావు, నాయకులు అనంతారెడ్డి, నర్సింహారావు, ఇంద్రాసేనారెడ్డి, శేఖర్ గౌడ్, రాములు, లింగం, రైతులు పాల్గొన్నారు.

ఇండ్లకు నెంబర్లు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 25 : జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో బీసీ కాలనీలో ఇప్పటికే ఇండ్లు నిర్మించుకున్న యజమానులకు ఇంటి నెంబర్లను ఇవ్వాలని అదనపు కలెక్టర్ దేవసహాయంకు బాధితులు సోమవారం వినతిపత్రం అందజేశారు. 2012లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయగా అందులో ఇంటినిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికీ వారికి ఇంటినెంబర్లు లేక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీలో కనీసవసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నెంబర్లు ఇచ్చి కట్టుకున్న ఇళ్ళకు రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, బీసీ కాలనీ ఇండ్ల పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేశ్, చారి పాల్గొన్నారు.

చెరువులోపడి వృద్ధుడు మృతి

బిజినేపల్లి, నవంబర్ 25 : ప్రమాదవశాత్తు ఓ వృద్ధుడు చెరువులోపడి మృతి చెందిన ఘటనా గంగారంలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం పేటి గ్రామానికి చెందిన సత్తయ్య(62) మూడురోజుల క్రితం నుంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయాడని, సోమవారం ఉదయం గంగారం గ్రామ చెరువులో సత్తయ్య మృతదేహం కనిపించినట్లు తెలిపారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

కేఎల్ఐ కాల్వలో పడి అటెండర్ మృతి

బిజినేపల్లి, నవంబర్ 25 : కేఎల్ఐ కాల్వలోపడి అటెండర్ మృతి చెందిన ఘటన మండలంలోని శాయిన్‌పల్లి సమీపంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తికి చెందిన జగదీశ్(42) బిజినేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా కొన్నినెలల క్రితం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సీఈవో కార్యాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. ఇదిలా వుండగా ఆదివారం తనగ్రామ శివారులోని పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళిపోయాడని, సోమవారం శాయిన్‌పల్లి సమీపంలోని కేఎల్ఐ కాల్వలో శవమై కనిపించాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు సంతానం ఉన్నారు. ఘటనపై కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్ హార్వెస్టర్ దగ్ధం

పెద్దకొత్తపల్లి, నవంబర్ 25 : మండలంలోని యాపట్లలో హార్వెస్టర్ సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలుగొండకు చెందిన భూపాల్‌నాయుడు హార్వేస్టర్‌తో యాపట్లలో మొక్కజొన్న కొస్తుండగా అకస్మాత్తుగా ఇంజిన్‌లో నుంచి మంటలు వచ్చాయి. హార్వెస్టర్ నుంచి డ్రైవర్ కిందకి దిగేలోపు పూర్తిగా మంటల్లో దగ్ధమైంది. అప్పులుచేసి తెచ్చుకున్న హార్వెస్టర్ కళ్ల ఎదుట దగ్ధం కావడంతో యజమాని కన్నీటిపర్యంతమయ్యాడు.

మంటల్లో దగ్ధమైన హార్వెస్టర్

రేపు ఆటోర్యాలీ

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 25 : జిల్లాకుమ్మెర ఆటో స్టాండ్ దగ్గర ఏఐటీయూసీ అనుబంధ కార్మికుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఈ నెల 27న జిల్లా కేంద్రంలో ఆటో మోటారు రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును, ఆటోడ్రైవర్లకు రూ.12వేల హామీ అమలు పర్చేందుకు ఆటో ర్యాలీని నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని ఆటోలు ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాసహాయ కార్యదర్శి శ్రీనివాసులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండీ రజాక్, నాగేంద్రగౌడ్, బాలస్వామి, రామచంద్రి, విష్ణు, శివ పాల్గొన్నారు.

కేజీబీవీలో కార్పొరేట్ తరహా విద్య

ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

కేజీబీవీ అదనపుగదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

చారకొండ, నవంబర్ 25 : కేజీబీవీలో విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రూ.3.25కోట్ల వ్యయంతో కేజీబీవీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ బాలా జీంగ్, డీఈవో గోవిందరాజులుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యసంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో టీచర్లు తమకు పేస్కేల్‌తో కూడిన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గురువయ్య గౌడ్ తాసీల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్‌కూస్సేన్, ఎంపీవో వెంకటేశ్, జీసీడీవో శోభారాణి, ఎంఈవో జాన్సీరాణి, జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

లింగాల, నవంబర్ 25 : గ్రామీణా ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరంగాపూర్, కేసీ తండాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ చేసిన అనంతరం నల్లమల చెంచు పెంటలో రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, మాజీ వైస్‌ఎంపీపీ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల రక్షణకు కృషి చేద్దాం

కుటుంబ హింసాబాధిత రక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్సై నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని అంబ టౌల్లిలో అంతర్జాతీయ స్త్రీహింస నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, యవకులు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో ఎమ్మెల్యే పూజలు

అచ్చంపేట రూరల్, నవంబర్ 25 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వంశీకృష్ణ , డాక్టర్ అనురాధ దంపతులు ఉమామహేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతం

దోమలపెంటలోవ్రతంలో పాల్గొన్న భక్తులు

దోమల పెంట, నవంబర్ 25 : మండలంలోని దోమల పెంట ఈగల పెంట టీజీ జెన్‌కో కాలనీలో సామూహిక సత్యనారాయణస్వామి ఆలయంలో వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ భూగర్భ జలవిద్యుత్ కేంద్రం చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డి దంపతులు వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ.. ప్రతిసంవత్సరం సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహిస్తున్నందుకు ఆలయ కమిటీని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి లక్ష్మీనాయక్, ఎస్ఈ ఓఎండ్ఎమ్ ఆదినారాయణ, ఎస్ఈ సివిల్ రవీంద్రకుమార్, డీఈలు శ్రీధర్, మురళీధర్, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్, రాజేశ్, బడారాం, లవకుమార్ పాల్గొన్నారు.

సోమశిలలో భక్తుల రద్దీ

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 25 : కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో మండలంలోని సోమశిల పుణ్యక్షేత్రంలో భక్తులతో కళకళ లాడింది. భక్తులకోసం సోమశిలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సూదూర ప్రాంతాలనుంచి ప్రైవేట్ వాహనాల్లో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. మహిళలు కృష్ణానదిలో స్నానాలుచేసి కార్తీక దీపాలు వెలిగించారు.

భక్తిశ్రద్ధలతో వ్రతాలు

కోడేరు, నవంబర్ 25 : మండల కేంద్రంలో ఉమామహేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో కార్తీకమాసం చివరిసోమవారం సందర్భంగా సామూహిక వ్రతం కార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శివారెడ్డి, పర్వత్‌రెడ్డి, మాధవయ్య, అర్చకులు జంగం శివయ్య పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

అచ్చంపేట, నవంబర్ 25 : కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉమామహేశ్వరం ఆలయానికి భక్తులు భారీగా తరలివెళ్లి పూజలు చేశారు. భక్తమార్కండేయ, కన్యాకపర వేశ్వరి ఆలయం, పల్కపల్లి శివాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు మద్యంతాగి నడిపితే కఠినచర్యలు

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, నవంబర్ 25 : వాహనాదారులు మద్యం తాగి రోడ్డెక్కితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామన్ గౌడ్‌హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రం సమీపంలోని కొల్లాపూర్-పెబ్బేర్‌కు రహదారిపై వాహనాలను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మద్యంతాగి వాహనాలను నడిపిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కాగా వాహనాలకు సరైన పత్రాలు, నెంబర్‌ప్లేట్ లేని వాహనాలకు ఫైన్ వేశారు. తనిఖీలో రాజన్ గౌడ్ అరవింద్‌రెడ్డి, శ్రీనివాసులు, విష్ణుమూర్తి, మహేశ్, కురుమూర్తి ఉన్నారు.

మైనారిటీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో మాక్‌పరీక్షలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 25 : రాష్ట్రమైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ స్టడీసర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ హైదరాబాద్ వారి ద్వారా ఉచిత టీజీపీఎస్‌సీ గ్రూప్-2 మాక్‌టెస్ట్‌లను నిర్వహిస్తామని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి గోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైను, బుద్దిస్ట్, పార్సీ) వారు ఈనెల 29వ తేదీలోగా కలెక్టర్ కార్యాలయంలోని మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితమాక్ పరీక్ష-1, మాక్ పరీక్ష-2 తేదీ డిసెంబర్ 2, 3, 10వ తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు డిగ్రీ మెమో, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజు ఫొటోలు 2, గ్రూప్-2 ఆన్ లైన్ అప్లికేషన్ ఫామ్‌లను జత చేయాలని సూచించారు.

విదేశీ చదువులకు ఉచిత కోచింగ్ :

రాష్ట్ర మైనారిటీ స్టడీసర్కిల్, మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విదేశాల్లో ఉన్నత చదువులు చదవడానికి మైనారిటీ (మైనార్టీ, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సి) అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోగా రాష్ట్ర మైనార్టీ సర్కిల్ 3వ అంతస్తు జామియా నిజామియా కాంప్లెక్స్ గన్‌ఫౌండరీ, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లను చేసుకోవచ్చన్నారు. వివరాలకోసం 040-23236112 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

14,15న బీఎల్ఎఫ్ రాష్ట్ర మహాసభలు

అచ్చంపేట, నవంబర్ 25 : రాష్ట్రంలో రాజ్యాధికారం సాధించే లక్ష్యంగా బీఎల్ఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభ వచ్చే నెల 14,15న నిజామాబాద్‌లో నిర్వహించనున్నారని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎం గౌడ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. బహుజనశ్రామిక ప్రజలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా పంపిణీ చేయాలనే, శాస్త్రీయ ఆలోచన ఉద్యమకార్యాచరణతో మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

అమ్రాబాద్, నవంబర్ 25 : జిల్లాసంక్షేమ అధికారి రాజేశ్వరి ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని చైల్డ్‌హెల్ప్‌లైన్ మానిక, ఉమెన్‌హబ్ మెంబర్ రేణుక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బాల్యవివాహాలపై వచ్చే అనర్థాలు, ఆరోగ్యసమస్యలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఆడపిల్లలను బతికిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం అని చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సోషల్ మీడియా ద్వారా కలిగే స్టాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణకు కృషి చేయాలి

లింగాల, నవంబర్ 25 : బాలల సంరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని బాలల సంక్షేమ సమితి చైర్మన్ లక్ష్మణ్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని అంబ టౌల్లిలో శ్రామికవికాస కేంద్రం ఆధ్వర్యంలో బాలల రక్షణ, లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్‌కుమార్, సీడీపీవో దమయంతి, శ్రామికవికాస కేంద్రం మండల కోఆర్డినేటర్ తిరుపాల్, చైల్డ్‌లైన్ సభ్యురాలు ప్రమీల, హెల్త్ సూపర్ వైజర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

వెల్దండ, నవంబర్ 24 : మండలంలోని చెర్కూర్‌కు చెందిన నీలం భాగ్యమ్మ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రామ గౌడ సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. చెర్కూర్‌గౌడ సంఘం తరఫున రూ.5వేలు, అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ తరపున రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

పాఠశాలలో వసతులు కల్పనకు కృషి

చారకొండ, నవంబర్ 25 : పాఠశాలలో వసత